క్లుప్తంగా

సామూహిక అక్షరాభ్యాసం



దోమకొండ: మండల కేంద్రంలోని గడికోటలో ట్రస్టు సభ్యులు శనివారం సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. అపోలో ఆస్పత్రుల సీఎస్ఆర్ హెడ్ సుధాజీచార్య కార్యక్రమానికి హాజరై చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తీగల తిర్మల్‌గౌడ్, గడికోట సీనియర్ మేనేజర్ బాబ్జీ, ఐసీడీఎస్ సీడీపీవో రోశిష్మ, అంగన్‌వాడీ టీచర్లు, ట్రస్టు సిబ్బంది పాల్గొన్నారు.

టాపర్లకు నగదు ప్రోత్సాహకం



దోమకొండ: మండలానికి చెందిన ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతిలో టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు గడికోట ట్రస్టు తరఫున శనివారం నగదు ప్రోత్సాహం అందజేశారు. అపోలో ఆస్పత్రుల సీఎస్ఆర్ హెడ్ సుధాజీచార్య, జెడ్పీటీసీ సభ్యులు తీగల తిర్మల్‌గౌడ్ చేతుల మీదుగా విద్యార్థులు నగదును అందజేశారు. ఏడుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. గడికోట సీనియర్ మేనేజర్ బాబ్జీ, ఐసీడీఎస్ సీడీపీవో రోశిష్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

మెరిట్ స్కాలర్‌షిప్‌నకు ఎంపిక


దేవసోత్ నిఖిత


సబావత్ దీపిక

లింగంపేట/ సదాశివనగర్: ఎల్లారెడ్డి మండలంలోని శెట్పల్లి జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన దేవసోత్ నిఖిత, సబావత్ దీపిక ఇద్దరు విద్యార్థులు నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్‌నకు ఎంపికైనట్లు హెచ్‌ఎం వసుధ శనివారం పేర్కొన్నారు. విద్యార్థులకు నాలుగేళ్ల పాటు ప్రతి ఏడాది రూ. 12వేల నగదు అందుతుందని వెల్లడించారు. అనంతరం విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులు రవి, ప్రవీణ్‌కుమార్‌తో పాటు విద్యార్థులను అభినందించారు. సదాశివనగర్ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ విద్యార్థులు ఎన్‌ఎంఎంఎస్‌కు 11 మంది విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ భానుమతి తెలిపారు. పాఠశాలకు చెందిన రాంచరణ్, ఆరె సంజన, ఆకుల సంజన, శ్రీమాన్, సాత్విక, కీర్తన, అభిరామ్, కీర్తి, స్మితశ్రీ, నవీన్, డి. సంజన ఎంపికయ్యారు. అనంతరం విద్యార్థులను అభినందించారు.

కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

ఎల్లారెడ్డి: పట్టణ కేంద్రంలోని రాజుల కుంట, నాగన్న కుంటలను కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ రైతులు ఆర్డీవో మన్నె ప్రభాకర్, ఇరిగేషన్ అధికారులు, తహసీల్దార్, ఎస్సైలకు శనివారం వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ కుంటలను కబ్జా చేయడంతో కింది పంట పొలాలకు సాగు నీరు అందడం లేదన్నారు. వినతిపత్రం అందించిన వారిలో రైతులు రాంచందర్, రవి, శ్రీను ఉన్నారు.

భక్తి మార్గంలో నడవాలి



పెద్దకొడప్‌గల్: ప్రతి ఒక్కరూ భక్తి మార్గంలో నడవాలని శ్రీబసవ లింగ అవధూత మహరాజ్ అన్నారు. మండలంలోని కాస్లాబాద్‌లో శ్రీబసవ లింగ అవధూత మహరాజ్ శనివారం ప్రవచనాలు చేశారు. ప్రతి రోజు భగవంతుని నామస్మరణ చేస్తే అంతా మంచి జరుగుతుందన్నారు. గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

స.హ.చట్టం సామాన్యుడికి వజ్రాయుధం



బీబీపేట: సహచట్టం సామాన్యుడికి వజ్రాయుధం లాంటిదని రాష్ట్ర స్పోక్స్ మాన్, న్యాయవాది ఈక శ్రీనివాస్ అన్నారు. మండలంలోని జనగామలో ఉన్న ప్రాథమిక ఉన్నత పాఠశాలలో సమాచార హక్కు చట్టం-2005పై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. నేటి తరం పిల్లలకు చదువుతోపాటు వివిధ చట్టాల పైన అవగాహన ఎంతో అవసరమని అన్నారు. కార్యక్రమంలో బీబీపేట మండల అధ్యక్షుడు నాంపల్లి, పాఠశాల హెచ్‌ఎం ప్రదీప్ కుమార్, రాష్ట్ర సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ ఎంఏ సలీం, ఎం హనుమంతు, కుర్ల లింగం, బి రాము, రమేశ్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పొంచి ఉన్న ముప్పు..!

- ప్రమాదకరంగా కాసులకత్త వంతెన
- నామమాత్రపు పనులు చేపట్టిన అధికారులు
- రోడ్డు వేయాలని గ్రామస్తుల వేడుకోలు


వంతెనకు ఇరువైపులా వేసిన మొరం


గతేడాది వరదకు కొట్టుకుపోయిన రోడ్డు(ఫైల్)

లింగంపేట: మండలంలోని కాసులకత్త వంతెనకు ప్రమాదం పొంచి ఉంది. గతేడాది కురిసిన భారీ వర్షానికి వరదలతో వంతెనకు ఇరువైపులా ఉన్న రోడ్డు కొట్టుకుపోయింది. దీంతో నెల రోజుల వరకు రాకపోకలు నిలిచిపోవడంతో పలు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నాటి అధికారులు నామమాత్రపు పనులు చేపట్టి చేతులు దులుపుకొన్నారు. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమవుతున్నందున అధికారులు వంతెనకు అటూ ఇటు రోడ్డు వేయకుండా కేవలం మొరంతో పనులు చేపట్టారు. అధికారుల పనితీరుతో పలు గ్రామాల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని ఈ వంతెన గుండా నాగారం, బాయంపల్లి, కొర్పోల్, బాణాపూర్, కిషన్‌నాయక్‌తండా, లక్ష్మన్ నాయక్‌తండా, లింగంపల్లి, లింగంపేట, నల్లమడుగు, ముస్తాపూర్, పలు గ్రామాలు, తండాల ప్రజలు ప్రయాణిస్తుంటారు. ప్రస్తుతం వంతెనకు అధికారులు తాత్కాలికంగా మొరం వేసి పనులు చేపట్టడంతో వంతెన దెబ్బతినే ప్రమాదం ఉందని పలు గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి వంతెనకు ఇరువైపులా రోడ్డువేసి సపోర్టుగా ప్రహరీ నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

రోడ్డు తెగిపోతే ఇబ్బందే..



భారీ వర్షాలకు రోడ్డు తెగిపోతేపై విద్యార్థులకు కష్టంగా మారుతుంది. రైతులు మందులు, ధాన్యం తరలించాలంటే మెంగారం మీదుగా వెళ్లాల్సి వస్తోంది. గతేడాది వంతెనకు ఇరువైపులా వేసిన రోడ్డు కొట్టుకుపోయింది. అధికారులు స్పందించి బీటీ రోడ్డు వేయాలి. ఈ ఏడాది భారీ వర్షాలు పడితే వంతెనకు ప్రమాదం పొంచి ఉంది. తక్షణమే అధికారులు స్పందించాలి. – చింతకుంట అంజయ్య, నాగారం

రాకపోకలు నిలిచిపోతాయి



గతేడాది కురిసిన భారీ వర్షాలకు వంతెన ఇరువైపులా రోడ్డు కొట్టుకుపోయింది. దీంతో నెల రోజుల వరకు పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ప్రస్తుతం అధికారులు తాత్కాలికంగా వేసిన రోడ్డు భారీ వర్షాలకు కొట్టుకుపోతుంది. అధికారులు శాశ్వత పరిష్కారం చూపాలి. లేదంటే అన్ని రకాల వ్యాపారులకు, విద్యార్థులకు, రైతులకు అవస్థలు తప్పవు. – చింతకుంట లక్ష్మీనారాయణ, నాగారం

ప్రతిపాదనలు పంపాం

నాగారం కాసుల కత్త వంతెన మరమ్మత్తులకు రూ. 35 లక్షలతో పై అధికారులకు ప్రతిపాదనలు పంపాం. వంతెనకు ఇరువైపులా శాశ్వత పరిష్కారం కోసం సీసీ రోడ్డు, సైడ్ వాల్స్ కట్టించడానికి అంచనా వేశాం. ఎన్నికల కోడ్ ఉన్నందున నిధులు మంజూరు కాలేదు. నిధులు మంజూరు కాగానే వంతెనకు మరమ్మతులు చేపడుతాం. – రాకేశ్, ఏఈ

రైతుల ధర్నా, రాస్తారోకో


రాస్తారోకో చేస్తున్న రైతులు

కామారెడ్డి రూరల్: వ్యవసాయ మోటార్లకు అవసరమైన ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయడంలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ రైతులు సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. కామారెడ్డి మండలం తిమ్మక్‌పల్లికి చెందిన రైతులు రెండు అదనపు ట్రాన్స్‌ఫార్మర్ల కోసం డీడీలు చెల్లించి మూడు నెలలు గడుస్తున్నా అధికారులు పట్టించుకోక పోవడంతో శనివారం చిన్నమల్లారెడ్డి సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా, కామారెడ్డి-రాజంపేట రోడ్డుపై రాస్తారోకో చేపట్టారు. రాస్తారోకోతే రోడ్డుకు ఇరువైపులా వాహనాలు భారీగా నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని రైతులతో మాట్లాడారు. సమస్యను పరిష్కరించే వరకు కదిలేది లేదంటు రైతులు తెలపడంతో పోలీసులు విద్యుత్ శాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడించారు. గ్రామానికి వచ్చి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో శాంతించారు.

రైతుల అభ్యంతరాలతోనే జాప్యం

తిమ్మక్‌పల్లిలో విద్యుత్ లైన్ వేయడంలో కొంత మంది రైతులు అభ్యంతరాలు తెలుపడంతోనే పనుల్లో జాప్యం జరిగిందని ట్రాన్స్‌కో ఏఈ మల్లేశం తెలిపారు. చిన్నమల్లారెడ్డిలో ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద రైతులు చేపట్టిన ధర్నాకు అధికారులు స్పందించి వివరణ ఇచ్చారు. గ్రామానికి చెందిన రైతులు నూతన వ్యవసాయ కనెక్షన్ కోసం డీడీలు చెల్లించారని, ఏఈ గ్రామంలో సందర్శించి అదనంగా ట్రాన్స్‌ఫార్మర్, విద్యుత్ స్తంభాలు లైను ఏర్పాటుకు అంచనాలు రూపొందించి మంజూరుకు పై అధికారులకు పంపగా వారు కూడా మంజూరు ఇచ్చినట్లు పేర్కొన్నారు. విద్యుత్తు లైన్లను ఏర్పాటు చేసే క్రమంలో ఇచ్చట లైన్ వేయకూడదని కొందరు రైతులు అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు చెప్పారు. పనులకు సంబంధించి శాఖ పరంగా ఎలాంటి జాప్యం జరగలేదన్నారు. ఇకనైనా లైను ఏర్పాటులో అభ్యంతరాలు తెలుపుతున్న రైతులు విద్యుత్ సంస్థకు సహకరించాలని కోరారు.

రైతుల పేరిట రాజకీయాలు చేయొద్దు

లింగంపేట: రైతుల పేరిట ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే సురేందర్ రాజకీయాలు చేయొద్దని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారాగౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు.

పొల్కంపేటకు చెందిన రైతు పొలంలో బ్యాంకు అధికారులు ఫ్లెక్సీలు, ఎర్ర జెండాలు ఏర్పాటు చేస్తే సీఎం రేవంత్‌రెడ్డిని నిందించడం తగదన్నారు. ఇకనైనా బీఆర్‌ఎస్ నాయకులు రైతులను తప్పుదోవ పట్టించొద్దన్నారు. సమావేశంలో పార్టీ మండల యూత్ అధ్యక్షుడు రాజు, రఫీక్, రాజు, ఎల్లయ్య, ఫతియొద్దీన్, రవి, గులాం, కిరణ్, ఖాసీ, సాయికుమార్, వెంకట్‌గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



నాగిరెడ్డిపేట: మండలంలోని జప్తిజాన్కంపల్లి ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నాయికోటి మల్లేశ్, ఉపాధ్యక్షుడిగా సొల్లు రాములు, ప్రధాన కార్యదర్శిగా కోరబోయిన సంగమేశ్వర్, సహాయ కార్యదర్శిగా జోడు సురేశ్, కోశాధికారిగా నామ్ వెంకట్రాములు, సభ్యులుగా దుశబోయిన బాలయ్య, బట్టిమీది సాయిలు, జోడు ముత్యం, చిన్నన్న నవీన్ ఎన్నికయ్యారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను సంఘ సభ్యులు సన్మానించారు.

తాత్కాలిక మరమ్మతులు



మాచారెడ్డి: మండలంలోని గజ్యానాయక్ తండా చౌరస్తాలో ఇళ్లలోకి వరద నీరు రాకుండా ఉండేందుకు పంచాయతీ కార్యదర్శి రిజ్వాన బేగం పర్యవేక్షణలో శనివారం తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. శుక్రవారం కురిసిన భారీ వర్షానికి ఇళ్లలోకి వర్షపు నీరు రావడంతో డ్రైనేజీకి నిధులు మంజూరు అయ్యేంత వరకు వరద నీరు వెళ్లేందుకు కాల్వ తీయించారు. ప్రస్తుతానికి వరద ఇళ్లలోకి రాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు పంచాయతీ కార్యదర్శి పేర్కొన్నారు.

యూనియన్ బ్యాంకు మేనేజర్ బదిలీ



నిజాంసాగర్(జుక్కల్): మహమ్మద్ నగర్ మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ మేనేజర్ శివ నాయక్ శనివారం బదిలీ అయ్యారు. మహారాష్ట్రలోని పూణె హైమద్‌నగర్ బ్రాంచ్‌కు బదిలీ అయ్యారు. మూడేళ్ల పాటు బ్యాంకు మేనేజర్‌గా పనిచేశారు. అనంతరం ఆయనను ఖాతాదారులు ఘనంగా సన్మానించారు.

ఉపాధ్యాయుల కల నెరవేరింది

తాడ్వాయి: పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలు తీరబోతున్నాయని, సుప్రీంకోర్టు తమకు సానుకూలంగా ప్రకటించడంతో 20 ఏళ్ల కల నెరవేరిందని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు అంబీర్‌మనోహర్‌రావు అన్నారు. మండల కేంద్రంలో శనివారం విలేకరులతో మాట్లాడారు. కోర్టు తీర్పుతో భాషా పండితులు, పీఈటీల సమస్యలు పరిష్కారమవుతుందని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, పీఆర్టీయూ రాష్ట్ర వ్యవస్థాపకుడు హర్షవర్ధన్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈద్గా పరిసరాల పరిశీలన

నాగిరెడ్డిపేట: మండలంలోని గోపాల్‌పేటలో ఉన్న ఈద్గా పరిసరాలను పంచాయతీ కార్యదర్శి కిష్టయ్య శనివారం పరిశీలించారు. బక్రీద్ సందర్భంగా ఈద్గా వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లను ముస్లిం మతపెద్దలతో కలిసి పరిశీలన చేపట్టారు. మండల కో-ఆప్షన్ సభ్యుడు షాహెద్ పాష, నాయకులు ఫారూక్, భాష తదితరులు ఉన్నారు.

ఆధ్యాత్మికం

వేంకటేశ్వరాలయంలో పూజలు



తాడ్వాయి: మండల కేంద్రంలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సూర్యం, గంగారాం, సిద్ధిరాంరెడ్డి, వెంకట్‌రెడ్డి, రాంచందర్ రావు, సిద్ధిరాములు, హన్మాండ్లు తదితరులు పాల్గొన్నారు.

పాఠ్యపుస్తకాల పంపిణీ


ధర్మారావ్‌పేట్‌లో పుస్తకాలను పంపిణీ చేస్తున్న మహిపాల్ యాదవ్

రామారెడ్డి/ సదాశివనగర్/ బీబీపేట: రామారెడ్డి మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఎంపీటీసీ తుపాకుల రజిత విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ ల్యాగల నాగలక్ష్మి, హెచ్‌ఎం మురళి, బీఆర్‌ఎస్ నాయకులు తుపాకుల రాజేందర్‌గౌడ్, ఉపాధ్యాయులు లింగపురం బాల్‌రాజు, మురళిగౌడ్ పాల్గొన్నారు. సదాశివనగర్ మండలంలోని ధర్మారావ్‌పేట్ ఉన్నత పాఠశాలలో ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు నాయని మహిపాల్ యాదవ్ పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ప్రమీల, హెచ్‌ఎం యోసెఫ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. బీబీపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు హెచ్‌ఎం రామేశ్వర్‌రెడ్డి పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అవగాహనతోనే టీబీ నియంత్రణ



సదాశివనగర్: అవగాహనతోనే టీబీని నియంత్రించవచ్చని పీహెచ్‌సీ వైద్యాధికారిణి ఆస్మా సూచించారు. శనివారం మండల కేంద్రంలో ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలకు రెండో రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శిక్షణ అనంతరం ఇంటింటా సర్వే చేపట్టారు. టీబీతో బాధ పడుతున్న వారిని గుర్తించాలన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌వో నాగరాజు, ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

సన్మానం



భిక్కనూరు: ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో ప్రతిష్ఠించే కోటి మట్టి శివలింగాలను తయారు చేసిన మండల కేంద్రంలోని శ్రీనగరేశ్వరాలయ నిర్వాహకుడు చీకోటి ప్రభాకర్ దంపతులను ఆర్యవైశ్యసంఘం గౌరవ అధ్యక్షుడు పబ్బనాగారాజు శనివారం సన్మానించారు. కార్యక్రమంలో కొడిప్యాక ఆంజనేయులు, చీకోటి నాగభూషణం, గంగెళ్లి జగదీశ్వర్, రాజలింగం, చంద్రమౌళి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ సర్వే పరిశీలన


పోచారంలో సర్వే ప్రక్రియను పరిశీలిస్తున్న ఏఈ

నాగిరెడ్డిపేట/ కామారెడ్డి రూరల్/ నస్రుల్లాబాద్: నాగిరెడ్డిపేట మండలంలోని పోచారం, గోపాల్‌పేట గ్రామల్లో చేపట్టిన మిషన్ భగీరథ సర్వేను ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వినోద్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే చేస్తున్న పంచాయతీ కార్యదర్శులకు ఆయన పలు సూచనలు చేశారు. ఇంటింటా తిరిగి సర్వేను పకడ్బందీగా చేపట్టాలన్నారు. సర్వే వివరాలను యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శులు తిరుపతి, కిష్టయ్య ఉన్నారు. కామారెడ్డి మండలం చిన్నమల్లారెడ్డి, తిమ్మక్‌పల్లి, లింగాయిపల్లి గ్రామాల్లో కొనసాగుతున్న మిషన్ భగీరథ పథకం నల్లాలకు సంబంధించిన సర్వేను ఎంపీవో మలహరి పరిశీలించారు. ఇంటింటా సర్వే చేయాలని సూచించారు. ఆయన వెంట గ్రామ కార్యదర్శులు శ్రీనివాస్, అనిల్, కారోబార్ శ్రీనివాస్, రమేశ్ తదితరులు ఉన్నారు. నస్రుల్లాబాద్ మండలంలోని ఆయా గ్రామాల్లో చేపడుతున్న మిషన్ భగీరథ సర్వేను ఎంపీవో రాము పరిశీలించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి రాజేశ్ ఉన్నారు.

సీడ్ బాల్స్ తయారీ



కామారెడ్డి రూరల్: జిల్లా కేంద్రంలోని ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ సెవెన్‌హార్స్ ఎన్జీవో ఆధ్వర్యంలో మండలంలోని చిన్నమల్లారెడ్డిలో సీడ్ బాల్స్ తయారు చేశారు. ఈ సందర్భంగా ఎన్జీవో ఫౌండర్ జీవన్ నాయక్ పాల్గొని సీడ్ బాల్ తయారీ గురించి గ్రామస్తులకు వివరించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని వీటిని తయారు చేశామని త్వరలో అటవీ ప్రాంతాల్లో వేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎన్జీవో ప్రతినిధులు పవన్ కళ్యాణ్, మౌనిక, సమీనా, పూజా, శ్రీను, మహిళలు పాల్గొన్నారు.


డ్రం సీడర్‌తో వరి నాట్లు



నిజాంసాగర్(జుక్కల్): మండలంలోని గోర్గల్‌లో డ్రం సీడర్ ద్వారా చేపడుతున్న వరి నాట్లను మండల వ్యవసాయశాఖ ఏవో అమర్‌ప్రసాద్, క్లస్టర్ ఏఈవో రేణుక శనివారం పరిశీలించారు. గ్రామానికి చెందిన పొన్నబోయిన రమేశ్, గంగాధర్‌తో పాటు పలువురు రైతులు 80 ఎకరాల్లో డ్రం సీడర్ పద్ధతిలో వరి నాట్లు చేపడుతున్నట్లు వ్యవసాయాధికారి పేర్కొన్నారు. వీటితో తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించవచ్చని అన్నారు.

పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలి


మాట్లాడుతున్న డీఎస్పీ నాగేశ్వర్‌రావు


బాన్సువాడలో మాట్లాడుతున్న సీఐ కృష్ణ

కామారెడ్డి క్రైం/ రామారెడ్డి/ బాన్సువాడ: పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కామారెడ్డి డీఎస్పీ నాగేశ్వర్‌రావు అన్నారు. బక్రీద్ పండుగను పురస్కరించుకొని పట్టణ పీఎస్‌లో శనివారం శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్‌హెచ్‌వో చంద్రశేఖర్ రెడ్డి, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు. మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని రామారెడ్డి ఏఎస్సై రవీందర్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని పీఎస్‌లో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్సై సుభాషిని, హెడ్‌కానిస్టేబుల్ రాజ నరసయ్య, కానిస్టేబుల్ సంపత్, మాజీ సర్పంచ్ సంజీవ్, గ్రామస్తులు పాల్గొన్నారు. బాన్సువాడ పట్టణంలో బక్రీద్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని బాన్సువాడ సీఐ కృష్ణ అన్నారు. ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో శనివారం శాంతి కమిటీ సమావేశం శనివారం నిర్వహించారు. బక్రీద్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జుబేర్, మైనార్టీ నాయకులు ఖలేక్, ఎజాస్, వాహబ్, అఫ్రోజ్, లింగం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

అంగన్‌వాడీల్లో ఇంగ్లిష్ బోధన

బిచ్కుంద: మండలంలోని ప్రీఅంగన్‌వాడీ కేంద్రాల్లో ఇంగ్లిష్ మీడియం బోధన ఉంటుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కొమురవ్వ శనివారం తెలిపారు. మండలంలో 8 ప్రీఅంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయన్నారు. హైస్కూల్, ప్రైమరి పాఠశాలల ఆవరణలో ఉన్న అంగవాడీ కేంద్రాల్లోనే ప్రీ అంగన్‌వాడీ కేంద్రాలుగా గుర్తించామని ఇందులోనే ఇంగ్లిష్ బోధన ఉంటుందన్నారు. మండలంలోని ఫత్లాపూర్, వాజిద్‌నగర్, పెద్ద దేవాడ, పెద్దదడ్గి, రాజుల్లా, సిర్‌సముందర్, గోపన్‌పల్లి, రాజాపూర్ గ్రామాల్లో ప్రీఅంగన్‌వాడీ కేంద్రాలను గుర్తించినట్లు పేర్కొన్నారు. త్వరలోనే టీచర్లకు ఇంగ్లిష్ బోధన, వాటి నిర్వహణపై శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఆర్థికసాయం అందజేత

తాడ్వాయి: తల్లితండ్రులు కోల్పోయిన బాధిత చిన్నారులకు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రూ. పదివేల ఆర్థికసాయాన్ని శనివారం అందజేశారు. మండలంలోని చందాపూర్‌లో గ్రామానికిచెందిన కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు ఆవుల రాజేందర్ శుక్రవారం అనారోగ్యంతో మృతిచెందాడు. కొన్నేళ్ల క్రితం ఆయన భార్య కూడా మృతి చెందడంతో ఇద్దరు కుమారులు అనాథలయ్యారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మదన్‌మోహన్ ఆర్థికసాయం అందించాలని సూచించినట్లు నాయకులు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, నాయకులు షౌకత్‌అలీ, నరేందర్‌రెడ్డి, నర్సారెడ్డి, రాఘవేందర్‌గౌడ్, అఖిల్‌రావు, సంజీవులు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు వేయించాలి

బాన్సువాడ: చిన్నారులకు అల్బెండజోల్ మాత్రలు తప్పకుండా వేయించాలని బీర్కూర్ ఆరోగ్య కేంద్రం వైద్యుడు గిరీశ్ అన్నారు. జాతీయ నులిపురుగుల వ్యాధి నిర్మూలన దినోత్సవం, జాతీయ టీబీ వ్యాక్సినేషన్‌పై శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్‌ఎం, అంగన్‌వాడీ టీచర్లు, ఎంఎల్‌హెచ్‌పీ, ఆశాకార్యకర్తలకు శనివారం శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ నెల 15 నుంచి 20వ తేదీ వరకు అల్బెండజోల్ పంపిణీ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌వో రవీందర్, సూపర్‌వైజర్లు తదితరులు ఉన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

కామారెడ్డి టౌన్: స్వదేశీ జాగరణ మంచ్, స్వావలంబి భారత అభియాన్ ఆధ్వర్యంలో ఈనెల 23న తెలంగాణ ప్రాంత సభ హైదరాబాద్‌లోని కేశవ మెమోరియల్ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించనున్నట్లు ఆర్‌ఎస్‌ఎస్ జిల్లా కార్యవాహ సంతోష్‌రెడ్డి శనివారం పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో కార్యక్రమ కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రతినిధులు రాజాగౌడ్, గోవర్ధన్‌రెడ్డి, యాలాద్రి, రాహుల్‌కుమార్, జంగం నరేశ్, సంతోష్‌గౌడ్ పాల్గొన్నారు.

తరగతులకు హాజరు కావాలి

రామారెడ్డి: ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు తప్పనిసరిగా కళాశాలకు హాజరై తరగతులు వినాలని ప్రిన్సిపాల్ మధు సూచించారు. మండల కేంద్రంలో తరగతులకు హాజరు కాని విద్యార్థుల ఇంటింటికి వెళ్లి తరగతులకు హాజరు కావాలని, పాఠాలు వింటేనే పరీక్షల్లో మంచి ఫలితాలు వస్తాయని అవగాహన కల్పించారు. తమ పిల్లలను కళాశాలకు పంపేలా చర్యలు తీసుకోవాలని తల్లితండ్రులను అధ్యాపకులు కోరారు. కార్యక్రమంలో లెక్చరర్లు అశోక్ గౌడ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.